GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout's, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
సోమవారం 12-10-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్




# రొమ్ము క్యాన్సర్‌పై అవగాహనతోనే మహిళల ఆరోగ్య పరిరక్షణ

- ఆత్మీయ మహిళలకు క్యాన్సర్ పరీక్షలే విలువైన బహుమతి: డాక్టర్ రఘురామ్
- శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత అవసరం: డాక్టర్ విక్రాంత్
- ఆరోగ్యకరమైన జీవనశైలితోనే సంపూర్ణ ఆరోగ్యం
- సమాజ సేవే లక్ష్యంగా సువర్ణ గుప్త వెల్ఫేర్ ట్రస్ట్ ముందడుగు
- సేవా సంకల్పానికి ప్రతీకగా ట్రస్ట్ నూతన లోగో ఆవిష్కరణ
- జంక్‌ఫుడ్‌కు దూరంగా ఉండాలి.. పోషకాహారానికి ప్రాధాన్యమివ్వాలి
- ఆరోగ్య సందేహాలకు వైద్యుల సమాధానాలు.. ప్రజల్లో పెరిగిన చైతన్యం



**రామచంద్రపురం, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, అక్టోబర్ 11:** ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా ప్రజల్లో ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించేందుకు సువర్ణ గుప్త వెల్ఫేర్ ట్రస్ట్ ముందడుగు వేసింది. రామచంద్రపురం డివిజన్ పరిధిలోని బాలాజీ గార్డెన్స్‌లో ఆదివారం ట్రస్ట్ వ్యవస్థాపకులు, గుప్త రియల్టీ అధినేత వీరబొమ్మ శ్రీనివాస్ గుప్త ఆధ్వర్యంలో హెల్త్ అండ్ వెల్‌నెస్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ రఘురామ్ పిల్లరిశెట్టి, ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ విక్రాంత్ సింగ్ ఠాకూర్ ముఖ్య అతిథులుగా హాజరై ఆరోగ్య పరిరక్షణపై ప్రజలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ రఘురామ్ పిల్లరిశెట్టి మాట్లాడుతూ..

మిగతా 2లో

# మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన దైద రవీందర్

**నార్కట్‌పల్లి క్రైమ్ మిర్రర్:** నార్కట్‌పల్లి మండలంలోని పల్లివివేరా హోటల్‌లో రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు గార్లపాటి రవీందర్ రెడ్డి, చిట్యాల మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి పాల్గొన్నారు.



# మన్సూరాబాద్‌లో స్వీట్ షాప్ వద్ద రక్తపాతం..!

**ఎల్‌బీ నగర్, క్రైమ్ మిర్రర్:** హైదరాబాద్‌లోని ఎల్‌బీ నగర్ పరిధి మన్సూరాబాద్ రోడ్డులో ఉన్న శ్రీ బాలాజీ మిఠాయి బండర్ స్వీట్ షాప్ వద్ద ఆదివారం ఉద్రిక్తత చోటుచేసుకుంది. మద్యం సేవించి షాపులోకి వచ్చాడనే ఆరోపణలతో ఓ వ్యక్తిపై షాప్ యజమాని దాడి చేసినట్లు సమాచారం. ఈ ఘటనలో బాధితుడి తలకు తీవ్ర గాయమై, రక్తపు మడుగులో పడిపోయినట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు.

**దాడిని చూసి ఆగ్రహించిన స్థానికులు..**

స్వీట్ షాప్ వద్ద జరిగిన ఈ ఘటనను ప్రత్యక్షంగా చూసిన స్థానికులు షాప్ యజమాని తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. మద్యం సేవించి వచ్చిన వ్యక్తిని నచ్చజెప్పి అక్కడి నుంచి పంపించాల్సింది పోయి, ఈ స్థాయిలో దాడి చేయడం ఏమిటని వారు ప్రశ్నించినట్లు సమాచారం. వ్యక్తి తలకు తీవ్ర గాయమై రక్తపు మడుగులో పడిపోయిన పరిస్థితిపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు.

**మద్యం సేవించి వస్తే దాడి చేయడమే పరిష్కారమా..?**

ఎవరైనా మద్యం సేవించి షాపులోకి వచ్చినా, ఇబ్బందికరంగా ప్రవర్తించినా వారిని శాంతియుతంగా బయటకు పంపించడం లేదా అవసరమైతే పోలీసులకు సమాచారం అందించడం సరైన మార్గమని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. అంతేకానీ, చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని దాడి చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు. తలకు తీవ్ర గాయమై రక్తపు మడుగులో పడిపోయిన వ్యక్తి పరిస్థితిని పట్టించుకోకుండా వదిలేసినట్లు కనిపించిందని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయితే బాధితుడి పరిస్థితి, ఘటనకు దారితీసిన పూర్తి కారణాలు అధికారికంగా నిర్ధారణ కావాల్సి ఉంది.

**జనసమూహంతో భారీగా ట్రాఫిక్ జామ్..**

ఈ ఘటనను చూసేందుకు స్థానికులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకోవడంతో రోడ్డుపై గందరగోళం నెలకొంది. వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడి భారీగా ట్రాఫిక్ జామ్ అయినట్లు సమాచారం. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో బాధితుడి బంధువులు కూడా అక్కడికి చేరుకుని షాప్ యజమానిపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఈ క్రమంలో వారు యజమానిపై దాడికి ప్రయత్నించగా, అతను అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు స్థానికులు చెబుతున్నారు.

**రంగంలోకి దిగిన పోలీసులు.. సీసీటీవీ ఫుటేజ్ పరిశీలన!**

సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకున్నారు. రక్తపు మడుగులో పడి ఉన్న బాధితుడిని స్థానికుల సహాయంతో అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. అనంతరం స్వీట్ షాప్‌లోని సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించి, ఘటనకు సంబంధించిన వివరాలను సేకరిస్తూ విచారణ చేపట్టినట్లు తెలిసింది.

**బాధితుడి పరిస్థితి ఏమిటి..? బాధ్యులపై ఎలాంటి చర్యలు ఉంటాయి..?**

ఈ ఘటనలో గాయపడిన వ్యక్తి ప్రస్తుతం ఎలా ఉన్నాడు? దాడికి అసలు కారణం ఏమిటి? ఘటనకు సంబంధించి పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోనున్నారు? అనే ప్రశ్నలు స్థానికుల్లో చర్చనీయాంశంగా మారాయి. బాధితుడికి సరైన వైద్యం అందించడంతో పాటు, సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా వాస్తవాలను వెలికితీసి, తప్పు చేసిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## శంకర్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్.సీ సెల్ అధ్యక్షుడిగా పల్గుట్ట నర్సింలు, మున్సిపల్ అధ్యక్షుడిగా కుంటి దేవయ్య ఏకగ్రీవంగా నియామకం...

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి:** చేవెళ్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం దిశగా మరో అడుగు పడింది. శంకర్ పల్లి మండలం మరియు మున్సిపాలిటీ ఎస్.సీ సెల్ అధ్యక్షుల ఎన్నిక ఆదివారం ఏకగ్రీవంగా జరిగింది. చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో, మహాలింగాపురం గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు పల్గుట్ట నర్సింలు శంకర్ పల్లి మండల ఎస్ సీ సెల్ అధ్యక్షుడిగా, అదేవిధంగా కుంటి దేవయ్య నీ శంకర్ పల్లి మున్సిపల్ ఎస్ సీ సెల్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ముఖ్య అతిథిగా హాజరైన చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ పామెన భీమ్ భరత్ నూతనంగా ఎన్నికైన ఇరువురు అధ్యక్షులకు నియామక పత్రాలను అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పామెన భీమ్ భరత్ మాట్లాడుతూ..."రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీలో దళిత వర్గాలకు పెద్దపీట వేస్తున్నాం. ఎస్ సీ సెల్ ను గ్రామ స్థాయి నుండి బలోపేతం చేయాలి. పల్గుట్ట నర్సింలు, కుంటి దేవయ్య ఇద్దరూ కష్టపడి పనిచేసే నాయకులు. నాయకత్వంలో శంకర్ పల్లిలో ఎస్ సీ సెల్ మరింత బలంగా తయారవుతుంది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలి" అని పిలుపునిచ్చారు.నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షుడు పల్గుట్ట నర్సింలు మాట్లాడుతూ, తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ పార్టీకి, పామెన భీమ్ భరత్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఎస్.సీ వర్గాల సమస్యల పరిష్కారానికి, పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అదేవిధంగా మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుంటి దేవయ్య మాట్లాడుతూ, మున్సిపాలిటీలోని ప్రతి వార్డులో ఎస్ సి సెల్ కమిటీలను వేసి పార్టీని బలోపేతం చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో టీ పి సి సి కార్యదర్శులు రామ్ రెడ్డి షాబాద్ మండల అధ్యక్షులు పెంట రెడ్డి మొయినాబాద్ మండల అధ్యక్షులు సత్య నారాయణ మొయినాబాద్ మండలం మాజీ అధ్యక్షులు మానయ్య ,షాబాద్ మాజీ సర్పంచ్ రవీందర్ , షాబాద్ సర్పంచ్ అశోక్ , జిల్లా వైస్ ప్రెసిడెంట్ పడాల రాములు , జిల్లా సెక్రెటరీ శ్రీకాంత్ రెడ్డి,మన్మర్రి మాజీ సర్పంచ్ సత్యం మొయినాబాద్ వైస్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి , గన్నెపాగ నర్సింగ్ రావు , విఠల్ యాదవ్ , బిక్షపతి , డైరెక్టర్ బాల కృష్ణ రెడ్డి, బద్దం కృష్ణ రెడ్డి, శంకర్ పల్లి మండల వైస్ ప్రెసిడెంట్ నసీరుద్దీన్ , డైరెక్టర్ రవీందర్ రెడ్డి , గణపురం ప్రసాద్ , శంకర్ పల్లి మండల సేవాదళ్ ఉపాధ్యక్షుడు దోసాడ పెంటారెడ్డి, చందిప్ప గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉత్తర్ పల్లి భరత్ ,సంజయ్ , దయానంద్ గౌడ్ , చంద్రశేఖర్ , శశికాంత్ ,కిరణ్ నవీన్ ,గూడూరు శ్రీను మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు చేవెళ్ళ నియోజక వర్గం ఎస్ సి విభాగం నాయకులు, అన్ని మండలాల ఈ ఎస్ సి విభాగం నాయకులు, ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.






## సీరత్-ఉన్-నబీ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్)** ముస్లిం మైనారిటీల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 2వ సీరత్-ఉన్-నబీ మరియు బహుమతుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. బడంగ్‌పేట్ సర్కిల్ బాలాపూర్‌లోని అల్ యాసీన్ కాలనీ, గణేష్ చౌక్ సమీపంలోని టీవై రాయల్ ప్యాలెస్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి ఆమె బహుమతులు ప్రదానం చేశారు. మహమ్మద్ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారి జీవితం, బోధనలు, ప్రేమ, శాంతి, సోదరభావం, మానవత్వం వంటి విలువలను స్మరించుకుంటూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సమాజంలో ఐక్యతను పెంపొందిస్తూ, యువతలో సత్ప్రవర్తన, సేవాభావం, సామాజిక బాధ్యతను ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు.

## రొమ్ము క్యాన్సర్‌పై అవగాహనతోనే మహిళల ఆరోగ్య పరిరక్షణ

అక్టోబర్‌ను రొమ్ము క్యాన్సర్ అవగాహన మాసంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో మహిళల్లో ఈ వ్యాధిపై అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. పండుగల సందర్భంగా బంధువులకు దుస్తులు, బహుమతులు అందించినట్లుగానే, తమ ఆత్మీయ మహిళలకు రొమ్ము క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించడాన్ని ఒక మంచి బహుమతిగా భావించాలని సూచించారు. మహిళలు సంకోచానికి గురికాకుండా రొమ్ముల్లో కనిపించే మార్పులను గుర్తించి, అనుమానాస్పద లక్షణాలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని తెలిపారు. ముందస్తు గుర్తింపు, వైద్యుల సలహా తీసుకోవడం ద్వారా ఆరోగ్యంపై తగిన శ్రద్ధ చూపవచ్చని పేర్కొన్నారు. అనంతరం డాక్టర్ విక్రాంత్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ.. నేటి ఉరుకుల పరుగుల జీవితంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఆరోగ్యమంటే కేవలం శారీరక దృఢత్వం మాత్రమే కాదని, మానసిక ప్రశాంతత, మానసిక ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమని స్పష్టం చేశారు. సమతుల్య ఆహారం తీసుకోవడం, కల్తీలేని పోషకాహారానికి ప్రాధాన్యం ఇవ్వడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని వివరించారు. ముఖ్యంగా చిన్నారులకు జంక్‌ఫుడ్, అధిక చక్కెరతో కూడిన ఆహార పదార్థాలు, బిస్కెట్లు ఎక్కువగా అలవాటు చేయకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పెద్దలు కూడా మితమైన ఆహారం, తగిన శారీరక శ్రమతో ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని తెలిపారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన ప్రజలు అడిగిన పలు ఆరోగ్య సంబంధిత ప్రశ్నలకు ఓపికగా సమాధానాలు ఇచ్చి వారి సందేహాలను నివృత్తి చేశారు. అంతకు ముందు ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ రఘురామ్ పిల్లరిశెట్టి, డాక్టర్ విక్రాంత్ సింగ్ ఠాకూర్ చేతుల మీదుగా సువర్ణ గుప్త వెల్ఫేర్ ట్రస్ట్ అధికారిక నూతన లోగోను ఆవిష్కరించారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలను వారు అభినందించారు.



# వృద్ధులకు చీరలు పంపిణీ

**క్రైమ్ మిర్రర్, పాలకీడు :** పాలకీడు మండలం మూసి ఒడ్డు సింగారం గ్రామంలో గ్రామస్తులు వల్లపురెడ్డి లచ్చిరెడ్డి దంపతులు తన మనవడి పుట్టిన రోజు సందర్భంగా అమ్మవారి సన్నిధిలో కొంతమంది వృద్ధులకి చీరలు , నగదు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జన్మదిన వేడుకల పేరిట వృధా ఖర్చులు చేయకుండా, ఇలా నిరుపేద వృద్ధులకు సహాయం చేయడం వల్ల ఎంతో తృప్తి లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వృద్ధులు వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, ఆశీస్సులు అందజేశారు. గ్రామ సర్పంచ్ భూపాల్ రెడ్డి మాట్లాడుతూ తన సొంత గ్రామంపై ప్రేమతో పలు సహాయ కార్యక్రమాలు చేస్తున్న వల్లపురెడ్డి లచ్చిరెడ్డి దంపతులు సేవలు అభినందనీయం అని, ఇంకా తన వంతు సహాయ సహకారాలు గ్రామానికి అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూపాల్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ రావుల కోటయ్య, గ్రామ పెద్దలు కళింగరెడ్డి, కాకునూరి సైదులు, కొండలు, శ్రీను, మధు నాగయ్య,నవభారత్ యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## హస్లీ భవానీ మాత ఆలయ ప్రారంభోత్సవంలో సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి

**ఆలయ అభివృద్ధికి పెయింటింగ్ పనుల సహకారం**

**అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (కడ్తాల్):** కడ్తాల్ మండల పరిధిలోని చిన్నవేములోని బావి తండాలో హస్లీ భవానీ మాత ఆలయ ప్రారంభోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ సీఈఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రారంభోత్సవం సందర్భంగా తండా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో దేవాలయాలు ఆధ్యాత్మికతకు, భక్తిభావానికి ప్రతీకలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. దేవాలయాలు ప్రజల మధ్య ఐక్యతను, సోదరభావాన్ని పెంపొందించడంతో పాటు ఆధ్యాత్మిక చింతనకు కేంద్రాలుగా నిలుస్తాయని అన్నారు.

**ఆలయ అభివృద్ధికి సహకారం...**

హస్లీ భవానీ మాత ఆలయ అభివృద్ధిలో భాగంగా పెయింటింగ్ పనులకు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారం అందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ అభివృద్ధికి సహకరించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్ గౌడ్, సర్పంచులు రామావత్ గోపినాయక్, ప్రేమ జవహర్లాల్, వార్డు సభ్యుడు అఖిల్, సీనియర్ నాయకులు చందర్, వినోద్, తల్లోజు రఘు, మల్లేష్ నాయక్ పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో వాసవి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలకు శ్రీకారం

**రాజరాజేశ్వరి దేవి అలంకారంలో వాసవి మాత దర్శనం**

**అమ్మవారికి పల్లకి సేవ.. ఘనంగా సామూహిక కుంకుమార్చన**

**వెయ్యి మందికి అన్నదానం.. పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆదివారం దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించి నవరాత్రి ఉత్సవాలకు అంకురార్పణ చేశారు. వేకువజామునే భక్తులు ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వాసవి మాతను రాజరాజేశ్వరి దేవి రూపంలో సర్వాంగసుందరంగా అలంకరించారు. అనంతరం గీతా పారాయణం, హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. అమ్మవారికి పల్లకి సేవతో పాటు గోమాత పూజలు భక్తిప్రపత్తులతో జరిపించారు. అనంతరం సామూహిక కుంకుమార్చనను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.

**37 ఏళ్లుగా వైభవంగా ఉత్సవాలు...**

వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో గత 37 సంవత్సరాలుగా దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ప్రతి ఏడాది ప్రత్యేక కార్యక్రమాలతో ఉత్సవాలను నిర్వహిస్తూ భక్తుల్లో ఆధ్యాత్మిక భావనను పెంపొందిస్తున్నారు. ప్రతి సంవత్సరం ఒకరిని ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా ఎంపిక చేసి, కమిటీ సభ్యుల సమన్వయంతో నవరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా



ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఇందులో భాగంగా సుమారు వెయ్యి మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు సంబంధించిన పుస్తకాలను ఆవిష్కరించారు.

**భక్తులకు సమాచారం అందేలా ప్రత్యేక ఏర్పాట్లు....**

ఆలయ కమిటీ చైర్మన్ జూలూరు రమేష్ బాబు ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఉత్సవాల సందర్భంగా కల్వకుర్తి పట్టణంలోని ముఖ్య కూడళ్లలో మైకులు ఏర్పాటు చేసి, ఆలయంలో ప్రతిరోజూ నిర్వహించే పూజా కార్యక్రమాల వివరాలు ప్రజలకు తెలిసేలా చర్యలు తీసుకున్నారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొనేలా ఏర్పాట్లు చేశారు..ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కల్మిచర్ల గోపాల్, కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు, వాసవి క్లబ్ సభ్యులు, ఆవోప సభ్యులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం భక్తుల రాకతో సందడిగా మారింది.

# ప్రారంభమైన దేవి నవరాత్రి ఉత్సవాలు





**బాల త్రిపుర సుందరీ దేవిగా అమ్మవారు**

**గణపతి పూజ కలశస్థాపనతో ఉత్సవాలు ప్రారంభం**

**ముఖ్యఅతిథిగా హాజరైన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల**

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల పట్టణంలోని శ్రీశ్రీశ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో దేవి నవరాత్రి ఉత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. గణపతి పూజ కలశస్థాపనతో ఉత్సవాలకు నాంది పలికారు. మొదటిరోజు పసుపు ఎరుపు వస్త్రంతో అమ్మవారిని శ్రీ బాలా త్రిపుర సుందరి దేవిగా అలంకరించారు. చక్కెర పొంగలిని నైవేద్యంగా సమర్పించారు. ఈనెల 20వ తేదీ వరకు రోజుకొక్క అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తారు. ఆలయ కమిటీ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్ అన్ని ఏర్పాట్లు చేశారు. ముఖ్య అతిథులుగా వీరేశం దంపతులు: దుర్గమ్మ నవరాత్రి ఉత్సవాలకు ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పుష్ప దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఆలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్ వారికి ముందుగా ఘన స్వాగతం పలికి, సత్కరించారు. అనంతరం వారు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ పందిరి గీత రమేష్, వైస్ చైర్పర్సన్ గుండెబోయిన శ్రీ లక్ష్మీ సైదులు, కౌన్సిలర్లు నాగిల్ల సుధాకర్, గాలి యాదమ్మ లింగయ్య, బొబ్బల సందీప రామ్ రెడ్డి, ఏర్పుల పరమేష్, దేశపాక లత రాజేష్, కుక్కల మోహన్, కో ఆప్షన్ సభ్యులు ఇమ్రాన్, బెల్లి సత్తయ్య నాయకులు పోకల దేవదాసు, జడల చిన్న మల్లయ్య, ఎద్దులపురి కృష్ణ, పార్టీ నర్సిరెడ్డి, గుడిపాటి లక్ష్మీనరసయ్య, వనమా వెంకటేశ్వర్లు, పార్టీ మాధవరెడ్డి, ఎస్కే ఇబ్రహీం, పుల్లెంల కోటయ్య, పంతంగి వెంకన్న, సిల్వేరు మౌనిక శేఖర్, కొసనం అశోక్, వేముడాల యాదయ్య, గాలి యాదగిరి, చొల్లేటి శ్రీకాంత్, అర్చకులు వాసుదేవ శర్మ, గోవింద్ శర్మ, పవన్ కుమార్ ఆచార్యులు, దుర్గేష్ శర్మ, శుభం శర్మ, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. దేవస్థానం కమిటీ డైరెక్టర్లు గంజి వెంకటేశం, బుద్ధ విమల కృష్ణమూర్తి, వరకాంత నరసింహారెడ్డి, రుద్రారపు లింగస్వామి, జిట్టా సాయిలు, బెలిదె సత్యనారాయణ, ఏళ్ల మాధవి బయ్యన్న, కుమ్మరి దేవి రవి, ఆలయ అధికారి ఏనుగు నరసింహారెడ్డి, సేవకులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.



# హిందువులమంతా బంధువులమని చెప్పేది అంతా అబద్ధం

## కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బలింగం కార్యదర్శి అన్నప్పట్ల కృష్ణ



**క్రైమ్ మిర్రర్, యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:** యాదాద్రి జిల్లా మూటకొండూరు మండలం అమ్మనబోలు గ్రామంలో బతుకమ్మల సందర్భంగా వివక్షపై వీరు మాట్లాడుతూ గ్రామంలోని గ్రామపంచాయతీ వద్ద గ్రామంలోని మహిళలంతా అక్కడ బతుకమ్మ ఆడుతున్న సందర్భంగా గ్రామ సర్పంచ్ మామిడాల నర్సమ్మ, వార్డు సభ్యురాలు బొజ్జ శ్రీలత వీరు ఇరువురు గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు అయినందున వారి బతుకమ్మలు తీసుకొని గ్రామపంచాయతీ వద్ద ఆడుతున్నటువంటి వారితో కలిసి బతుకమ్మ ఆడుతుండగా అందులో కొంతమంది బీసీ వర్గానికి చెందిన మహిళలు మీరు తక్కువ కులం వాళ్ళు మాతోని ఆడతారా!అని అంతమందిలో కులం పేరుతో దూషిస్తూ అవమానపరిచి వారిని అడ్డుకోవడం జరిగింది గ్రామ సర్పంచ్, వార్డు సభ్యురాలు ఇద్దరూ ఎస్సీలైనందున కుల వివక్ష మెదడులో నింపుకున్నటువంటి పెద్ద వర్గాల వారు ఈ విధంగా వారిని దూషించి, వెంటనే బిసి వర్గాల యొక్క బతుకమ్మలు తీసుకెళ్లి నిమజ్జనం చేయడం జరిగింది. ప్రతిసారి రాత్రి 11 గంటలకు నిమజ్జనం చేసే బతుకమ్మలు మీరు దళితులు మాతోఆడుతు న్నారని వివక్షతో ఏడు గంటలకే నిమజ్జనం చేయడం జరిగింది. రాజ్యాంగబద్ధంగా ఎన్నికైనటువంటి ఎస్సీ మహిళా సర్పంచ్ ఎస్సీ మహిళా వార్డ్ మెంబర్ వివక్ష గురైన పరిస్థితిని చూస్తే ఈ దేశంలో కుల వ్యవక్ష ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుంది. ప్రపంచ దేశాలన్నీ సైన్సు అభివృద్ధి దిశలో ముందుకు పోతుంటే భారతదేశం లో మాత్రం కులం అంటరానితనం మతం అని మద్యయుగాల వైపు తిరో గమనములో వెళుతుంది. హిందువులమంతా బంధువులమని చెప్పుకునే నాయకులు ఇప్పుడు ఏం మాట్లాడుతారు. దళితులు ఈ దేశంలో ఎంత ఉన్నత స్థాయిలో ఉన్నా గాని వివక్ష గురైతనే ఉన్నారు. రాజ్యాంగం దళితులకు ఎన్ని రక్షణ చట్టాలు తెచ్చిన దాడులు దౌర్జన్యాలు హత్యలు అత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయి. ఈ చట్టాలను పూర్తిస్థాయిలో అమలు చేసే ప్రభుత్వాలు అధికారులు విఫలమవుతున్నారు. ఈ సంఘటనకు బాధ్యులైన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలి, లేనియెడల కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ( కెవిపిఎస్) జిల్లావ్యాప్తంగా ఆందోళన పోరాటాలు చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు గ్యారా అశోక్, జిల్లా కమిటీ సభ్యులు కోట కిష్టయ్య పాల్గొన్నారు.

# మునుగోడు మండల కేవైసీఎస్ నూతన కమిటీ ఎన్నిక



**మునుగోడు క్రైమ్ మిర్రర్:** నల్గొండ జిల్లా కురుమ యువ చైతన్య సమితి ఆధ్వర్యంలో, నల్గొండ జిల్లా కేవైసీఎస్ అధ్యక్షులు బండారు శంకర్ కురుమ ఆధ్వర్యంలో మునుగోడు మండల కురుమ యువ చైతన్య సమితి నూతన మండల కమిటీ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర కేవైసీఎస్ అధ్యక్షులు కుండే వెంకటేష్ కురుమ హాజరయ్యి మాట్లాడుతూ ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలనీ ప్రభుత్వాని కోరారు.గౌరవ అధ్యక్షులు మందుల అయ్యన్న కురుమ,మండల అధ్యక్షులు బోడిశ మల్లేష్ కురుమ,వర్కింగ్ ప్రెసిడెంట్ బండారు మహేష్ కురుమ,ప్రధాన కార్యదర్శి బీజిని పరమేష్ కురుమ, ఉపాధ్యక్షులు ,బాలం కృష్ణ కురుమ ,అన్నం శ్రీకాంత్ కురుమ ,బైరిగూడ మల్లేష్ కురుమ కోశాధికారి కనకల లింగస్వామి కురుమ, కార్యదర్శి దెండే వెంకటేష్ కురుమ, ప్రచార కార్యదర్శులు లింగస్వామి కురుమ, బాలం శివకుమార్ కురుమ, కమిటీ సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మోటె రవి కురుమ ఉపాధ్యక్షులు మందుల సత్యం కురుమ,కోశాధికారి రావుల ఐలయ్య కురుమ, కార్యదర్శి మందుల సైదులు కురుమ, ప్రచార కార్యదర్శి బండారు శ్రీశైలం కురుమ, నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నం శ్రీకాంత్, ఉపాధ్యక్షులు దెండే మల్లేష్ కురుమ, బండారు శ్రీనివాస్ కురుమ గ్రామ పెద్దలు, మందుల అశోక్ యువకులు మరియు కురుమ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# రెండు స్వర్ణ పతకాలు సాధించిన తానిపర్తి చికితకు ఘన సత్కారం

## రూ. లక్ష నగదు ప్రోత్సాహకం అందజేత



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** ఇటీవల ఏషియన్ గేమ్స్‌లో రెండు స్వర్ణ పతకాలు సాధించి దేశానికి, తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచిన క్రీడాకారిణి తానిపర్తి చికితకు హైదరాబాద్‌లో ఘనంగా సత్కారం నిర్వహించారు. ఆమె సాధించిన విజయాలను అభినందిస్తూ శాలువా, జ్ఞాపికతో సత్కరించడంతో పాటు రూ.లక్ష నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. తెలంగాణ పౌల్ట్రీ ఫెడరేషన్ జనరల్ సెక్రటరీ ఉడుతాల భాస్కర్‌రావు తరపున ఆయన అల్లుడు ఎర్రబెల్లి అభినవ్ చికితకు శాలువా కప్పి, జ్ఞాపిక అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా భాస్కర్‌రావు పంపించిన రూ.1,00,000 నగదు చెక్కును చికితకు అందజేశారు. క్రీడారంగంలో ఆమె సాధించిన విజయాలు ఎంతో అభినందనీయమని, యువతకు స్ఫూర్తిదాయకమని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ టూరిజం ఎండీ బోయినపల్లి మనోహర్‌రావు, తానిపర్తి తిరుపతిరావు పాల్గొని చికితను అభినందించారు. భవిష్యత్తులో ఆమె మరిన్ని విజయాలు సాధించి అంతర్జాతీయ స్థాయిలో దేశానికి, తెలంగాణకు మరింత పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. రెండు స్వర్ణ పతకాలతో తన ప్రతిభను చాటుకున్న చికితకు అందుతున్న అభినందనలు, ప్రోత్సాహకాలు ఆమె భవిష్యత్తు క్రీడా ప్రస్థానానికి మరింత ప్రేరణగా నిలవనున్నాయి. క్రీడాకారులను ప్రోత్సహించడం ద్వారా మరింతమంది యువత క్రీడల వైపు ఆకర్షితులవుతారని పలువురు అభిప్రాయపడ్డారు.



# అహల్యమ్మ దశదిన కర్మ లో సీపీఐ నేతలు

**క్రైమ్ మిర్రర్,సంస్థాన్ నారాయణపురం:** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో దేశీడి అహల్యమ్మ దశదిన కర్మ కు సీపీఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు లతో కలిసి అహల్యమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆమె కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య, సీపీఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, సీపీఐ జిల్లా సమితి సభ్యుడు కలకొండ సంజీవ, సీపీఐ మండల నాయకులు సుర్వి నరసింహ, సర్పంచ్ ముత్యాల అంజయ్య,పల్లె మల్లారెడ్డి, వీరమల్ల యాదయ్య, ఈద మల్లయ్య, పల్లె గోపాల్ రెడ్డి, పల్లె రాములు, పబ్బు మారయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం జయప్రదం చేయండి

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఈనెల 16న నిర్వహించనున్న యస్ఆర్ డబిజీయన్ఆర్ కళాశాల పూర్వ విద్యార్థుల 2వ అపూర్వ సమ్మేళనం ఏర్పాట్లు పూర్తి అయినట్లు కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నల్లమోతు తిరుమలరావు, వి.ఆనంద్ తెలిపారు. ఆదివారం ఖమ్మంలో జరిగిన కార్యవర్గం సమావేశ తీర్మానాలు, వివరాలు పత్రికలకు తెలియజేశారు. యస్ఆర్డబిజీయన్ఆర్ కళాశాల పూర్వ విద్యార్థులు అందరినీ ఈకార్యక్రమానికి ఆహ్వానం పలికారు. సమావేశ ప్రారంభంలో ఇటీవల మరణించిన కళాశాల పూర్వ విద్యార్థులకు సంతాపం తెలియజేస్తూ తీర్మానం ఉంటుదన్నారు. సమావేశంలో వివిధ రంగాల్లో రాణించిన 25మంది పూర్వ విద్యార్థులను ఘనంగా సన్మానం చేయడంతో పాటు, వారి సందేశాలు తింటాయన్నారు. అనంతరం సీనియర్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సందేశాలతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని వెల్లడించారు. కార్యక్రమంకు ప్రతి పూర్వ విద్యార్థి హాజరై జయప్రదం చేయాలని కోరారు. యస్ఆర్ బిజీయన్ఆర్ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం కళాశాల పూర్వ విద్యార్థులకు పిలుపు నిచ్చింది. ఈకార్యవర్గ సమావేశంలో అలేటి.శ్రీనివాస్, ఇస్మాయిల్, యస్.మణిభూషణాచారి, కట్టెకోల చిన నరసయ్య , సుదర్శన్, నాళ్ళ బానూచందర్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ విద్యార్థి ఉద్యమ నాయకుడు బిఆర్ఎస్వి మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు నలపరాజు రమేష్ కి ఘన సన్మానం




**క్రైమ్ మిర్రర్, యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:** నాడు తెలంగాణ ఉద్యమ కాలంలో నిజాం కళాశాలలో విద్యను అభ్యసిస్తూ తెలంగాణ ఉద్యమానికి ఆకర్షితులై అటు నిజాం కళాశాల, ఉస్మానియా యూనివర్సిటీలో ఇటు మునుగోడు నియోజకవర్గంలో విద్యార్థులను తెలంగాణ ఉద్యమం పైన చైతన్య పరుస్తూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో లాఠీ దెబ్బలు, కేసులను ఎదుర్కొని, ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొని రాష్ట్ర ఏర్పాటులో భాగస్వామ్యమైన తెలంగాణ ఉద్యమకారుడు, బిఆర్ఎస్వి మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు నలపరాజు రమేష్‌ని యాదాద్రి-భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో దశాబ్ది ఉత్సవాలలో ఘనంగా సన్మానించడం జరిగింది.

## శరణప్ప కుటుంబానికి గంప వెంకటేష్ గుప్తా ఆర్థిక భరోసా

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (కడ్తాల్):** ఆపదలో ఉన్న కుటుంబాలను ఆదుకోవడంలో ముందుంటామని డీసీసీబీ డైరెక్టర్, ఆమనగల్లు సింగిల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా అన్నారు. కడ్తాల్ పట్టణానికి చెందిన భువనగిరి శరణప్ప మృతి చెందిన విషయం తెలుసుకున్న ఆయన ఆదివారం రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనరసింహారెడ్డితో కలిసి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కుటుంబానికి కష్టకాలంలో అండగా ఉంటామని, బీఆర్ఎస్ పార్టీ తరఫున అన్ని విధాలా సహాయ సహకారాలు అందించి ఆదుకుంటామని భరోసా కల్పించారు. అనంతరం మృతుడి భార్య సంతోషికి రూ.5,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కుటుంబ పెద్దను కోల్పోయి బాధలో ఉన్న కుటుంబానికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. బాధిత కుటుంబానికి తమ వంతు సహాయం అందించి, మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ హెచ్ఆర్ మహేష్, ఆమనగల్లు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ లాయక్ అలీ, మాజీ వార్డు సభ్యుడు అశోక్, పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు అమృత పాండు, మండల ఆదివాసీ సంఘం అధ్యక్షుడు శ్రీశైలం, నాయకులు మహేష్, నాగార్జున, సిద్ధిగారి వెంకటేష్, సిద్ధిగారి సురేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# ఆమనగల్లులో భక్తిశ్రద్ధలతో గ్యార్మీ వేడుకలు





**గ్యార్మీ షరీఫ్ జెండాతో ఊరేగింపు.. గౌసే పాక్ దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు**

**సయ్యద్ ఖలీల్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (ఆమనగల్లు):** ఆమనగల్లు పట్టణంలో గ్యార్మీ వేడుకలను ముస్లిం మైనారిటీలు ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మౌలాలి పహాడ్ దర్గా సమీపంలోని గౌసే పాక్ చిల్లా వద్ద నిర్వహించిన ఈ వేడుకలకు ముస్లింల మతగురువు హజ్రత్ సయ్యద్ జిలానీ పాషా ఖాద్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్యార్మీ షరీఫ్ జెండాతో పట్టణంలోని ప్రధాన వీధుల గుండా భక్తిశ్రద్ధలతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం గౌసే పాక్ దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు, దువా కార్యక్రమాలు చేపట్టారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, పట్టణంలో శాంతి, సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ప్రార్థనలు చేశారు.

**సయ్యద్ ఖలీల్ ఆధ్వర్యంలో అన్నదానం...**

గ్యార్మీ వేడుకలను పురస్కరించుకుని మైనారిటీ నాయకులు సయ్యద్ ఖలీల్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు, స్థానికులు పాల్గొన్నారు. మత సామరస్యం, సోదరభావం చాటేలా వేడుకలను నిర్వహించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కంపెనీ వెంకటేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి, మతగురువులు మౌలానా అబ్దుల్ కరీం, మైనారిటీ నాయకులు, ముస్లిం మత పెద్దలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యలపై ఈనెల 14న భువనగిరి " రౌండ్ టేబుల్ సమావేశం" ను జయప్రదం చేయండి

**కొండమడుగు నర్సింహ్మ**



**క్రైమ్ మిర్రర్, యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:** తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం సెక్షన్ 22-ఎ పేరుతో బ్లాక్ లిస్టులో పెట్టిన భూములను వెంటనే బహిర్గతం చేయాలని, భూ సమస్యలపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 14న ఉదయం 11 గంటలకు సుందరయ్య భవన్ భువనగిరిలో నిర్వహిస్తున్న " రౌండ్ టేబుల్ సమావేశం " ను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ల్యాండ్ పూలింగ్ పేరుతో గతంలో పేదలకు పంచిన భూములను తిరిగి వెనక్కి తీసుకోవాలనే ప్రతిపాదనను ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర భూ సర్వే చేపట్టి, మిగులు భూములను గుర్తించి అర్హులైన పేదలందరికీ పంచాలని ఆయన కోరారు. పేదల భూ హక్కుల రక్షణ కోసం, భూ సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి ప్రజాస్వామికవాదులు, రైతు, కార్మిక సంఘాల నాయకులు, మేధావులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ విలువైన సలహాలు, సూచనలు అందించి సమావేశాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు.

# దేశిడి అహల్యమ్మ దశదిన కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

**కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్త ఉమా ప్రేమ్చందర్ రెడ్డి**

**క్రైమ్ మిర్రర్,సంస్థాన్ నారాయణపురం:** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ దేశిడి నరేందర్ రెడ్డి తల్లిగారు దేశిడి అహల్యమ్మ దశదిన కార్యక్రమం రాఘవేంద్ర ఫంక్షన్ హాల్ లో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి , కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, వార్డు సభ్యులు సభావత్ రఘు నాయక్, సింగపంగా ప్రశాంతి రమేష్, సింగం బిక్షపతి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బద్దుల మురళి యాదవ్, సిపిఐ నాయకులు పల్లె గోపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుత్త శేఖర్ రెడ్డి, రాచకొండ రమేష్ బాబు, భూపని బలరాం, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గునిగంటి రాజు గౌడ్, మారగొని శంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ సహాయ కార్యదర్శి రెవనపల్లి గోపాల్, యూత్ కాంగ్రెస్ నాయకులు బానోతు కిరణ్ నాయక్, గణేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.





## అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన కాటం వెంకటేశం దంపతులు

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** నల్గొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా తొలిరోజు నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాటం వెంకటేశం, పద్మ దంపతులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి బంగారు ముక్కుపుడకను కానుకగా సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్, సభ్యులు మాట్లాడుతూ ఈ నెల 18వ తేదీన ఆలయంలో చండీయాగం నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, గ్రామంపై అమ్మవారి కృపాకటాక్షాలు ఉండాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామ ప్రజలందరూ చండీయాగంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ పూజా కార్యక్రమంలో ఏదుల ప్రభాకర్ రెడ్డి దంపతులు, మా రెడ్డి తిరుమలరెడ్డి దంపతులు, పొట్లపల్లి సుభాష్ దంపతులతో పాటు నారాయణ రమేష్, తాటి చంద్రమౌళి, ఏర్పుల నరసింహ, మర్రి హరీష్ రెడ్డి, కురు యాదయ్య, ఆనగంటి లింగస్వామి, ఏర్పుల వెంకన్న, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ భక్తులు పాల్గొన్నారు.

## జీవించడం ఒక కళ.. సుదర్శన క్రియతో సంపూర్ణ ఆరోగ్యం

ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ టీచర్ పల్లపు బుద్ధుడు

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** ప్రతి ఇంటికి యోగ చేరాలి.. ప్రతి ఒక్కరూ యోగ సాధన చేయాలి.. హర్ ఘర్ ధ్యాన్ కార్యక్రమంతో ప్రజల్లో మానసిక ప్రశాంతత, ఆరోగ్యంపై అవగాహన పెంపొందించాలని ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ టీచర్ పల్లపు బుద్ధుడు పిలుపునిచ్చారు. చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని రైతు వేదిక వద్ద యోగా, మెడిటేషన్ కార్యక్రమాల నిర్వహణకు సంబంధించి గ్రామ సర్పంచ్ ఆవుల సుందర్ యాదవ్, మండల అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య చేతుల మీదుగా కరపత్రాలను విడుదల చేశారు. గ్రామ ప్రజలు, యువకులు, విద్యార్థులకు యోగా ఆసనాలు, ధ్యానంపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పల్లపు బుద్ధుడు మాట్లాడుతూ.. ఆర్ట్ ఆఫ్ లివింగ్ కోర్సు ఒత్తిడిని తగ్గించి, ఆరోగ్యాన్ని, జీవశక్తిని పెంపొందించేందుకు దోహదపడుతుందని వివరించారు. యోగా, ధ్యానం, ఉచ్ఛ్వాస నిశ్వాస సాధనలతో మానసిక ప్రశాంతత పొందవచ్చన్నారు. జీవితం ఆనందమయంగా ఉండాలంటే సుదర్శన క్రియను సాధన చేయాలని సూచించారు. సుదర్శన క్రియతో శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుచు కోవడంతో పాటు వ్యక్తిగత సంబంధాలను బలోపేతం చేసుకోవచ్చని తెలిపారు. ఒత్తిడి వల్ల కలిగే సమస్యలను తగ్గించుకోవడంలో యోగా, ధ్యానం ఎంతగానో ఉపయోగ పడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి, పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, అద్దెల లింగారెడ్డి, బెల్లంకొండ రఘు, ఆవుల రమేష్, మెట్టు నాగశంకర్, వలిగొండ సత్యనారాయణ, నరసింహ, ప్రశాంత్, అశోక్, వెంకన్న, దివాకర్, లింగయ్య, శంకరయ్య, రమేష్, వెంకటేష్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం వరం కాదు తెలంగాణకు శాపం

o ప్రముఖ పాత్రికేయులు పాశం యాదగిరి

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** పోలవరం వల్ల ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఏడు మండలాలు మునిగాయని లక్ష మంది ఆదివాసులు నిర్వాసితులయ్యారని ప్రముఖ జర్నలిస్ట్ పాశం యాదగిరి అన్నారు. ఆదివారం ఖమ్మం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో తెలంగాణ అధ్యయన సమాలోచన కేంద్రం (టాస్క్) జిల్లా ఆవిర్భావ సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ నిజాం నవాబు రాముడికి గుడి కడితే జైశ్రీరామ్ అనేవాళ్లు రామున్ని ముంచుతున్నారని ఇది ఎంత మాత్రం సహించరానిదని తంగేడు పూలతో చెరువు శుద్ధి అవుతుందని మన ఆడబిడ్డలు ఎన్నో ఏళ్ల క్రితం కనిపెట్టారని అందుకే బతుకమ్మ పండుగ లో తంగేడు పూలతో బతుకమ్మను పేర్చి చెరువులో నిమజ్జనం చేస్తారని ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా పూలను పూజించటం తెలంగాణ ప్రత్యేకత అని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులు కూడా అమలు కాని పరిస్థితి దేశంలో ఏర్పడిందని పారిశ్రామికీకరణ పేరుతో ఫార్మసీ కంపెనీలను నెలకొల్పడం వల్ల అడవులు కనుమరుగై చెంచుల జాతి అంతరించిపోతుందని ఆయన అన్నారు. టాస్క్ ఎప్పటికప్పుడు సమాజాన్ని తట్టి లేపాల్సిన బాధ్యత ఉందని నిజాలను నిర్భయంగా ప్రకటిస్తూ చైతన్య పరచాలని ఆయన సూచించారు. టాస్క్ రాష్ట్ర




అధ్యక్షులు ఎర్రోజు శ్రీనివాస్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ పేరుతో ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలుగుతుందని ఫామ్ 7 తో ఎవరి ఓటు అయినా తొలగించవచ్చని నిష్పక్షపాతంగా నడవవలసిన ఎలక్షన్ కమిషన్ కీలుబొమ్మగా మారకూడదని ఆయన అన్నారు. ఈ సమావేశానికి టాస్క్ రాష్ట్ర కో కన్వీనర్ ములక సురేష్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో పులి రాజు డాక్టర్ ఆంజనేయులు షేక్ నజీమా బుక్కా సత్యనారాయణ సంగమేశ్వర రావు దశరథ రామ్ ఎన్ఎన్ దశరథ రామ్ రఘు విశ్వ మేకల సుగుణ రావు కట్టుకోజ్వాల రమేష్ రేలా శ్రీనివాస్ కళాకారులు పాగి వెంకన్న గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## నవభారత్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమైన దేవీ నవరాత్రి ఉత్సవాలు



బాల త్రిపుర సుందరి దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు



దుర్గాదేవి మాలలు ధరించిన నవభారత్ యూత్ కమిటీ సభ్యులు

**క్రైమ్ మిర్రర్,పాలకీడు :** మూసిఒడ్డు సింగారం గ్రామంలో నవ భారత్ యూత్ ఆధ్వర్యంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మొదటి రోజు అమ్మవారు బాల త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా గ్రామంలో అమ్మవారి మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచే కమిటి సభ్యులు దుర్గా మాత మాలలు ధరించి పూజలు ప్రారంభించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. అనంతరం పురోహితులు నరసింహ కుంకుమార్చన కార్యక్రమాన్ని చేపట్టి అమ్మవారికి విశేష పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూపాల్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ కోటయ్య, పెద్దలు వల్లపురెడ్డి చిన్న లచ్చిరెడ్డి, కలింగరెడ్డి, సైదులు, శ్రీను, కొండలు, వెంకన్న కమిటీ సభ్యులు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### తొమ్మిది రోజులు.. తొమ్మిది రూపాలు

మొదటి రోజు ఆదివారం అమ్మవారు బాల త్రిపుర సుందరీ దేవి అవతారంలో దర్శనమిస్తుంది. ఈ సందర్భంగా శాంతిపాఠం, దీపారాధన, నవరాత్రోత్సవ సంకల్పంతో పలు విధాలా పూజలందుకుంటుంది. సాయంత్రం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ ఉంటుంది. రెండో రోజు సోమవారం గాయత్రీ దేవి అవతారంలో, మూడో రోజు అన్నపూర్ణాదేవిగా, నాలుగో రోజు వాసవీ కన్యకాపరమేశ్వరీ దేవిగా, ఐదోరోజు లలితా త్రిపుర సుందరి అవతారంలో దర్శనమివ్వనున్నారు. ఆరో రోజు మహాలక్ష్మీదేవి అవతారంలో, ఏడో రోజు సరస్వతీ దేవి అవతారంలో, ఎనిమిదో రోజు కనకదుర్గాదేవి, తొమ్మిదో రోజు మహిషాసుర మర్దని దేవి అవతారంలో దర్శనమిస్తుంది. పదో రోజు రాజరాజేశ్వరీ దేవి అవతారంలో దర్శనమిస్తుంది. అదే రోజు సాయంత్రం అమ్మవారి శోభాయాత్ర ఉంటుంది.

## మండ్ల యాదగిరి కుటుంబానికి ముచ్చర్ల జనార్దన్ రెడ్డి పరామర్శ

దశదినకర్మకు హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (ఊరుకొండ):** ఊరుకొండ మండలంలోని బొమ్మరాజుపల్లి గ్రామానికి చెందిన మండ్ల యాదగిరి దశదినకర్మ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి (ఎంజేఆర్) హాజరయ్యారు. ఈ సందర్భంగా యాదగిరి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ఉండాలని, వారికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల నాయకులు, గ్రామ నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# గచ్చిబౌలి డివిజన్ లో 100 మంది యువత బీఆర్ఎస్‌లో చేరిక....

**క్రైమ్ మిర్రర్ శేరిలింగంపల్లి :** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని నల్లగండ్ల గ్రామానికి చెందిన సుమారు 100 మంది యువత ఆదివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. గచ్చిబౌలి డివిజన్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా సమక్షంలో, సీనియర్ నాయకులు రాగం జంగయ్య యాదవ్, రాగం హరి శంకర్ యాదవ్ ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా సాయిబాబా యువతకు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కేసీఆర్ నాయకత్వం, కేటీఆర్ ప్రోత్సాహంతో యువత పార్టీలో చేరడం సంతోషంగా ఉందని, వారికి తగిన ప్రాధాన్యత కల్పిస్తామని తెలిపారు. నల్లగండ్ల అభివృద్ధికి కృషి చేస్తామని పార్టీలో చేరిన యువత పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శిల్పారామంలో రెండో రోజు బతుకమ్మ సంబరాలు...

**క్రైమ్ మిర్రర్ మాదాపూర్:** శిల్పారామం మాదాపూర్ లో బతుకమ్మ పండుగ రెండో రోజు వేడుకలు ఘనంగా జరిగాయి.మహిళా సిబ్బంది బతుకమ్మలను అందంగా పేర్చి, సాయంత్రం సందర్శకులతో కలిసి బతుకమ్మ ఆట ఆడారు. ఎంపీ థియేటర్ లో శ్రీమతి పర్ణిక మాన్య, వారి శిష్య బృందం అమ్మవారి కీర్తనలను ఆలపించారు. అనంతరం శంకరానంద కళాక్షేత్రం నాట్య గురువు డా. ఆనంద శంకర్ జయంత్ శిష్య బృందం భరతనాట్య ప్రదర్శనతో అలరించారు. నోటు స్వరం, పుష్పాంజలి, నటేశ కౌత్వం, అలరిపు, కళ్యాణి జతిస్వరం, పార్వతి బృందం అంశాలను కళాకారులు శారద, సమన్వి, శ్రీయుక్త, యాషిక, శ్రీనిధి, లాస్య, ఇషాని, అదితి, సహన, సాహితి, సుకృతి, వేద రావు తదితరులు ప్రదర్శించి మెప్పించారు.



# నిరుద్యోగ యువతకు ఉపాధి.. ప్రజారోగ్య పరిరక్షణకు ఐక్యత ఫౌండేషన్ కృషి




ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేలా ప్రోత్సహించడం, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజారోగ్య పరిరక్షణకు కృషి చేయడమే ఐక్యత ఫౌండేషన్ ప్రధాన లక్ష్యమని ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తెలిపారు. ఆదివారం నియోజకవర్గంలోని ఆరు మండలాల మీడియా ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాల వివరాలను వెల్లడించారు.

**ఈ నెల 13న 25వ జాబ్ డ్రైవ్...**

నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 13వ తేదీ మంగళవారం ఆమనగల్లులో 25వ జాబ్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తెలిపారు. అర్హులైన నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు..జాబ్ డ్రైవ్‌లను నిర్వహించడం మాత్రమే కాకుండా, వాటి ద్వారా ఎంతమందికి నిజంగా ఉద్యోగాలు లభించాయన్నదే ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. గతంలో నిర్వహించిన జాబ్ మేళాల అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఉద్యోగ కల్పన విధానంలో మార్పులు తీసుకొచ్చామని వివరించారు. కంపెనీల వివరాలు, ఉద్యోగ బాధ్యతలు, వేతనాలు, పని ప్రదేశం, విద్యార్హతలపై స్పష్టత తీసుకున్న తర్వాతే అభ్యర్థులకు సమాచారం అందిస్తున్నామని తెలిపారు. పెద్ద సంఖ్యలో కంపెనీలను ఒకే చోటకు తీసుకురావడం కంటే, ఒకటి లేదా రెండు కంపెనీలతో ప్రత్యేకంగా జాబ్ డ్రైవ్‌లు నిర్వహిస్తూ ఎంపిక ప్రక్రియను పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. ఉద్యోగం కోసం వచ్చే ప్రతి అభ్యర్థి వెనుక ఒక కుటుంబం, ఎన్నో ఆశలు ఉంటాయని, వారి ఆశలకు తగిన అవకాశాలు కల్పించేందుకు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తున్నామని పేర్కొన్నారు.

**అర్హతలు.. వేతన వివరాలు...**

జాబ్ డ్రైవ్‌లో ఎస్ఎస్‌సీ, ఇంటర్మీడియట్, డిగ్రీ, డిప్లొమా విద్యార్హతలు కలిగిన 18 నుంచి 35 సంవత్సరాల వయస్సు గల అభ్యర్థులు పాల్గొనవచ్చని తెలిపారు. ఉద్యోగానికి సంబంధించిన వేతన వివరాలు ఇలా ఉన్నాయి. ప్రాథమిక వేతనం, డీఏ కలిపి నెలకు రూ.15,000 కాగా, పీఎఫ్‌కు రూ.1,800, ఈఎస్ఐసీకి రూ.113, వృత్తి పన్ను రూ.150 మినహాయింపుల అనంతరం నెలవారీ వేతనం రూ.12,937 ఉంటుందని వివరించారు. అదనంగా నెలకు రూ.2,000 నివాస భత్యం, రూ.1,500 హాజరు బోనస్‌తో పాటు షిఫ్ట్ అలవెన్స్, ఉచిత రవాణా, ఉచిత భోజన సౌకర్యాలు కల్పించనున్నట్లు వెల్లడించారు.

**134 గ్రామాల్లో స్వచ్ఛ జలధార పూర్తి...**

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజారోగ్య పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన స్వచ్ఛ జలధార కార్యక్రమాన్ని తలకొండపల్లి, వెల్దండ మండలాల్లో విజయవంతంగా పూర్తి చేసినట్లు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి వెల్లడించారు. తలకొండపల్లి మండలంలోని 31 గ్రామపంచాయతీల పరిధిలో ఉన్న 65 గ్రామాల్లో, వెల్దండ మండలంలోని 32 గ్రామపంచాయతీల పరిధిలోని 69 గ్రామాల్లో నీటి ట్యాంకుల శుభ్రత కార్యక్రమాన్ని పూర్తి చేసినట్లు తెలిపారు. రెండు మండలాల్లోని 63 గ్రామపంచాయతీల పరిధిలో మొత్తం 134 గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వివరించారు.

**ప్రత్యేక యంత్రాలతో నీటి ట్యాంకుల శుభ్రత...**

గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి ట్యాంకులను పరిశుభ్రంగా ఉంచడం ప్రజారోగ్య పరిరక్షణలో కీలకమని ఆయన పేర్కొన్నారు. ఆధునిక సాంకేతికతతో కూడిన ప్రత్యేక యంత్రాల సహాయంతో నీటి ట్యాంకుల లోపలి భాగాలను శుభ్రపరిచే విధానాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు పరిశుభ్రమైన తాగునీరు అందేలా చూడటంతో పాటు గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణపై అవగాహన పెంపొందించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు.

**ప్రజలకు ఉపయోగపడే సేవలే లక్ష్యం...**

యువతకు ఉపాధి కల్పన, మహిళల ఆర్థిక స్వావలంబన, ప్రజారోగ్య పరిరక్షణకు సంబంధించిన కార్యక్రమాలను మరిన్ని గ్రామాలకు విస్తరించడమే ఐక్యత ఫౌండేషన్ లక్ష్యమని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి స్పష్టం చేశారు. జాబ్ డ్రైవ్‌ల ద్వారా మరింతమంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు, చంద్రశేఖర్, కొండల్, తల్లోజు రఘు, యాదవ్, యాదయ్య, కాలే మహేష్, శ్రీపతి, శేఖర్, విజయ్ కుమార్, నాగిళ్ల శివ, శ్రీను, మల్లేష్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ బాప్టిస్ట్ చర్చ్ లో ఘనంగా పాస్టర్స్ డే వేడుకలు

**కోదాడ, అక్టోబర్ 11 (క్రైమ్ మిర్రర్ ):** కోదాడ బాప్టిస్ట్ చర్చ్ లో పాస్టర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి.సంఘ కాపరి, కోదాడ పట్టణ క్రిస్టియన్ మైనార్టీ నాయకులు పాస్టర్ వంటపాక యేసయ్య , కోదాడ మున్సిపాలిటీ మాజీ క్రిస్టియన్ కో-ఆప్షన్ సభ్యురాలు శ్రీమతి వంటపాక జానకి యేసయ్య ని సంఘస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, సంఘ కాపరి సంఘస్తుల ఆధ్యాత్మిక ఎదుగుదల కొరకు నిరంతరం ప్రార్థించేవారని, వారి ఆత్మీయ ఎదుగుదల కొరకు నిత్యం శ్రమిస్తూ సంఘాన్ని నిర్మించి సమాజంలో ఉన్నతమైన వారిగా తీర్చిదిద్దే గొప్ప సేవకుడని కొనియాడారు.అంతేకాకుండా, తమకు ఎదురయ్యే కష్టనష్టాలను, వ్యతిరేకతలను, ప్రతికూల పరిస్థితులను సైతం ధైర్యంగా ఎదుర్కొంటూ సంఘాన్ని ముందుకు నడిపించే గొప్ప యోధుడని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో నడిగూడెం మాజీ ఎంపీపీ యాతాకుల జ్యోతి బాబు, సంఘ పెద్దలు బల్లికొండ కోటయ్య జాన్, జగ్గు నాయక్, మోజెస్, రాంబాబు, గురునాథ్, విజయ్ ఏనుష్, ప్రవంతి, శార, అరుణ, సునీత తదితరులు పాల్గొన్నారు.



# సమస్యలకు పరిష్కార దిశగా పనులు చేపడతాం : బోయపల్లి రాఘువేందర్ రెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్)** బడంగ్ పేట్ సర్కిల్ 57వడివిజన్ అల్మాస్‌గూడలోని విశాఖ నగర్ ఫేజ్ 3 కాలనీవాసుల ఆహ్వానం మేరకు, ఏఐసీసీ విచార్ విభాగ్ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘువేందర్ రెడ్డి కాలనీలో పర్యటించి, స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాలనీలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి తగిన ప్రాధాన్యత లభించకపోవడంతో, కాలనీవాసులు తమ కాలనీలలో నెలకొన్న సీసీ రోడ్ల నిర్మాణం, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు, ప్రధాన రహదారి అభివృద్ధి వంటి సమస్యలు, ప్రధాన రహదారి పరిస్థితి సరిగా లేకపోవడంతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరిస్తూ, సంబంధిత పనులను త్వరితగతిన చేపట్టి తమ సమస్యలకు పరిష్కార దిశగా, ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటూ, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయడమే తన లక్ష్యమని రాఘువేందర్ రెడ్డి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ



కార్యక్రమంలో విశాఖ నగర్ ఫేజ్ -- 3 కాలనీ సభ్యులు గోలి రంజిత్ రెడ్డి, శశిధర్ రెడ్డి, రూపా చారి, రమేష్ ముదిరాజ్, హనుమంత్, నరసింహ, సత్యం, రుక్మా రెడ్డి, అశోక్, మురళి, భరత్, సంతోష్, రాము తదితరులు పాల్గొన్నారు.



## దేశిడి అహల్యమ్మ దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్

**క్రైమ్ మిర్రర్ ,సంస్థాన్ నారాయణపురం:** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని శ్రీ రాఘవేంద్ర ఫంక్షన్ హాల్‌లో గ్రామ మాజీ సర్పంచ్ దేశిడి నరేందర్ రెడ్డి తల్లి అహల్యమ్మ దశదిన కర్మ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ పాల్గొని, ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ శికిలమెట్ల శ్రీహరి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొండగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌నినోపై రాజకీయాలు మాని.. రైతుల సంక్షేమంపై దృష్టి పెట్టాలి

**ప్రకృతి పరిణామాలను కాంగ్రెస్‌కు ఆపాదించడం బీఆర్ఎస్ రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనం**

**-పీసీసీ కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్ గౌడ్**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (కడ్తాల్):** రైతుల సంక్షేమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని పీసీసీ కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేశారు. ఎల్‌నినో అనేది సహజ వాతావరణ పరిస్థితులకు సంబంధించిన ప్రక్రియ అని, దాని ప్రభావాన్ని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆపాదిస్తూ బీఆర్ఎస్ నాయకులు విమర్శలు చేయడం రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమని మండిపడ్డారు. రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో డీసీసీ ఉపాధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి చెగురి వెంకటేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పోతుగంటి శంకర్ తదితరులతో కలిసి ఆయన మాట్లాడారు. ఎల్‌నినో ప్రభావంతో నైరుతి రుతుపవనాలపై ప్రభావం పడే అవకాశం ఉండటంతో వర్షపాతం తగ్గడం, జలాశయాల్లో నీటిమట్టాలు పడిపోవడం వంటి పరిస్థితులు ఏర్పడే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని, వాతావరణ పరిస్థితులను గమనిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

**రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యం...**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ పలు కార్యక్రమాలు అమలు చేస్తోందని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. రైతు భరోసా పథకం ద్వారా ఎకరాకు ఏడాదికి రూ.12 వేల పెట్టుబడి సాయం అందించడం, అర్హులైన రైతులకు రూ.2 లక్షల వరకు పంట రుణమాఫీ, సన్న వడ్లకు బోనస్, వ్యవసాయానికి ఉచిత విద్యుత్, రైతు బీమా వంటి చర్యలతో రైతులకు అండగా నిలుస్తోందని వివరించారు..కల్వకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో రైతులకు, అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రకృతి వైపరీత్యాలను రాజకీయ విమర్శలకు ఉపయోగించుకోవడం సరికాదని, వాతావరణ పరిస్థితుల వల్ల రైతులకు ఎదురయ్యే ఇబ్బందులను తగ్గించేందుకు తీసుకోవాల్సిన



చర్యలపై చర్చ జరగాలని అన్నారు.

**పదేళ్ల పాలనలో రైతులకు చేసిన మేలేమిటి?**

పదేళ్లపాటు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ నాయకులు ప్రస్తుతం రైతుల సంక్షేమం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. గత పాలనలో అతివృష్టి, అనావృష్టి వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో రైతులు ఎదుర్కొన్న సమస్యలకు ఎలాంటి పరిష్కారాలు చూపించారని ప్రశ్నించారు. పంటలు నష్టపోయిన రైతులకు ఎంత పరిహారం అందించారో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు..అధికారంలో ఉన్నప్పుడు రైతుల సమస్యలను పట్టించుకోకుండా, ఇప్పుడు ప్రతిపక్షంలోకి వచ్చాక రైతులపై ప్రేమ చూపిస్తున్నట్లు మాట్లాడటం రాజకీయ అవకాశవాదమని విమర్శించారు. రైతుల కష్టాలను రాజకీయ ఆరోపణలకు ఉపయోగించుకోవడం మానుకోవాలని హితవు పలికారు. ఎల్‌నినో వంటి ప్రకృతి పరిణామాలకు ప్రభుత్వాలను నిందించడం కంటే, వాటి ప్రభావాన్ని తగ్గించి రైతులకు అండగా నిలిచేందుకు అవసరమైన చర్యలపై దృష్టి సారించాలని సూచించారు. రైతుల సంక్షేమంపై నిజమైన చిత్తశుద్ధి ఉంటే గత పదేళ్ల పాలనలో రైతులకు చేసిన మేలేమిటో బీఆర్ఎస్ నాయకులు ప్రజలకు వివరించాలని సవాల్ విసిరారు. ఈ సమావేశంలో మాజీ మండల అధ్యక్షుడు బిచ్యా నాయక్, జగన్ గౌడ్, జవహర్ లాల్ నాయక్, రాజు గౌడ్, రవీందర్, వార్డు సభ్యుడు విజయ్, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్, కల్వకుర్తి నియోజకవర్గ ఉపాధ్యక్షులు షాబుద్దీన్, ప్రవీణ్ గౌడ్, గంజి చంద్రశేఖర్, మహేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆసరా ఫౌండేషన్ మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట 2026 పోస్టర్ ఆవిష్కరణ



**క్రైమ్ మిర్రర్,సంస్థాన్, నారాయణపురం:** నారాయణపురం మండలంలో నిర్వహించనున్న ఆసరా ఫౌండేషన్ మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్--2026 పోస్టర్‌ను ఆసరా ఫౌండేషన్ చైర్మన్ బొల్లా శివశంకర్ ఆవిష్కరించారు. యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడం, గ్రామీణ ప్రాంతాల్లోని క్రికెట్ క్రీడాకారుల ప్రతిభను వెలికితీయడం, యువతను క్రీడల వైపు ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో మొదటి బహుమతిగా రూ.40,000, రెండో బహుమతిగా రూ.20,000 అందజేయనున్నారు. ఎంట్రీ ఫీజును రూ.1,500గా నిర్ణయించారు. డ్రా కార్యక్రమం 2026 అక్టోబర్ 13వ తేదీ సాయంత్రం 5 గంటలకు నిర్వహించనున్నారు. ఎంట్రీ ఫీజు చెల్లించిన జట్లను మాత్రమే డ్రాలో చేర్చనున్నారు. టోర్నమెంట్ 2026 అక్టోబర్ 14వ తేదీన ప్రారంభం కానుంది. పోటీలు శ్రీకంఠ మహేశ్వర స్వామి దేవాలయం వెనకాల ఉన్న గ్రౌండ్‌లో నిర్వహించనున్నారు. క్రికెట్ జట్లు, క్రీడాభిమానులు ఈ టోర్నమెంట్‌లో భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

# యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి : చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని బడంగ్‌పేట్ డివిజన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన "క్రీడా స్పోర్ట్స్ క్లబ్" ను రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు. యువతకు మరియు క్రీడాభిమానులకు అత్యుత్తమ వసతులు కల్పిస్తూ రూపొందించిన ఈ క్లబ్‌లో ఉత్తమమైన టెన్నిస్ కోర్ట్, బ్యాడ్మింటన్ కోర్ట్ మరియు అధునాతన ఫిట్‌నెస్ సెంటర్ అందుబాటులోకి వచ్చాయి. ఈ సందర్భంగా కార్యక్రమంలో మాట్లాడుతూ నేటి యువత చదువుతో పాటు క్రీడల్లోనూ, శారీరక ఫిట్‌నెస్‌లోనూ రాణించాలని, ఆటలు మనిషికి శారీరక దేహదారుఢ్యాన్ని, మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయని ఆకాంక్షించారు. బడంగ్‌పేట్ ప్రాంతంలో ఇలాంటి ఆధునిక వసతులతో కూడిన స్పోర్ట్స్ క్లబ్ అందుబాటులోకి రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దబావి సుదర్శన్ రెడ్డి, రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, మర్రి హనుమంత్ రెడ్డి, గట్టు బాలకృష్ణ, రవి గౌడ్, బొల్లపల్లి కుమార్, సుర్వగంటి విజయ్, సామ భాస్కర్ రెడ్డి, గిరి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

